23-03-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఏ విధంగా బాబా మరియు దాదా ఇరువురూ నిరహంకారులో, నిష్కామ సేవను చేస్తారో, తమ కొరకు ఎటువంటి లోభమూ లేదో, అలా పిల్లలైన మీరు కూడా బాబా సమానముగా అవ్వండి"

ప్రశ్న:- పేదల పాలిటి పెన్నిధి అయిన బాబా పేద పిల్లల భాగ్యాన్ని ఏ ఆధారముపై ఉన్నతముగా తయారుచేస్తారు?

జవాబు:- బాబా అంటారు - పిల్లలూ, ఇంట్లో ఉంటూ అన్నింటినీ సంభాళిస్తూ సదా బుద్ధి ద్వారా - ఈ సర్వస్వమూ బాబాదే అని భావించండి. ట్రస్టీలుగా అయి ఉన్నట్లయితే భాగ్యము చాలా ఉన్నతముగా అవుతుంది, ఇందులో చాలా సత్యత కావాలి. పూర్తి నిశ్చయము ఉన్నట్లయితే యజ్ఞము నుండి పాలన జరుగుతున్నట్లే ఉంటుంది, ఇంట్లో ట్రస్టీలుగా ఉంటూ శివబాబా భండారము నుండి తింటారు. బాబాకు అంతా సత్యాన్నే తెలియజేయవలసి ఉంటుంది.

ఓంశాంతి. భక్తి మార్గపు సత్సంగాలతో పోలిస్తే ఈ జ్ఞాన మార్గపు సత్సంగం విచిత్రమైనది. మీకు భక్తి యొక్క అనుభవమైతే ఉంది. అనేకానేక సాధు-సన్యాసులు భక్తి మార్గపు శాస్త్రాలు మొదలైనవాటిని వినిపిస్తారని మీకు తెలుసు. ఇక్కడ పూర్తిగా దాని కన్నా వేరుగా ఉంటుంది. ఇక్కడ మీరు ఎవరి ముందు కూర్చున్నారు? డబుల్ తండ్రి మరియు తల్లి. అక్కడ అలా ఉండదు. ఇక్కడ అనంతమైన తండ్రి కూడా ఉన్నారు, తల్లి కూడా ఉన్నారు మరియు చిన్న తల్లి కూడా ఉన్నారని మీకు తెలుసు. ఇన్ని సంబంధాలన్నీ ఏర్పడుతాయి. అక్కడైతే ఇటువంటి సంబంధాలేవీ లేవు. అలాగే వారు అనుచరులు కూడా కారు. వారు నివృత్తి మార్గం వారు, వారి ధర్మమే వేరు. అలాగే మీ ధర్మం కూడా వేరు. రాత్రికి, పగలుకు ఉన్నంత తేడా ఉంది. ఇది కూడా మీకు తెలుసు - లౌకిక తండ్రి నుండి అల్పకాలికమైన క్షణభంగురమైన సుఖము ఒక్క జన్మ కొరకు లభిస్తుంది, ఆ తర్వాత మళ్ళీ కొత్త తండ్రి, కొత్త విషయము. ఇక్కడైతే లౌకిక తండ్రి కూడా ఉన్నారు, పారలౌకిక తండ్రి కూడా ఉన్నారు, అలాగే అలౌకిక తండ్రి కూడా ఉన్నారు. లౌకిక తండ్రి నుండి కూడా వారసత్వము లభిస్తుంది మరియు పారలౌకిక తండ్రి నుండి కూడా వారసత్వము లభిస్తుంది. ఇకపోతే ఈ అలౌకిక తండ్రి అద్భుతమైనవారు, వీరి నుండి వారసత్వమేమీ లభించదు. అయితే, వీరి ద్వారా శివబాబా వారసత్వాన్ని ఇస్తారు, అందుకే ఆ పారలౌకిక తండ్రిని ఎంతగానో తలచుకుంటారు. లౌకిక తండ్రిని కూడా తలచుకుంటారు. ఇకపోతే ఈ అలౌకిక బ్రహ్మా తండ్రిని ఎవ్వరూ తలచుకోరు. వీరు ప్రజాపిత అని మీకు తెలుసు, వీరు ఏ ఒక్కరికో తండ్రి కారు. ప్రజాపిత గ్రేట్, గ్రేట్ గ్రాండ్ ఫాదర్. శివబాబాను గ్రేట్, గ్రేట్ గ్రాండ్ ఫాదర్ అని అనరు. లౌకిక సంబంధములో లౌకిక తండ్రి మరియు తాతగారు ఉంటారు. వీరు గ్రేట్, గ్రేట్ గ్రాండ్ ఫాదర్. ఈ విధముగా లౌకిక తండ్రినీ అనరు, పారలౌకిక తండ్రినీ అనరు. ఇప్పుడు ఇటువంటి గ్రేట్, గ్రేట్ గ్రాండ్ ఫాదర్ నుండైతే వారసత్వము లభించదు. ఈ విషయాలన్నింటినీ తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. భక్తి మార్గపు విషయమే అతీతమైనది. డ్రామాలో ఆ పాత్ర కూడా ఉంది, అది మళ్ళీ నడుస్తూ ఉంటుంది. మీరు ఏ విధంగా 84 జన్మలు తీసుకున్నారు, అంతేకానీ 84 లక్షల జన్మలు కాదు అనేది తండ్రి అర్థం చేయిస్తారు. తండ్రి వచ్చి ఇప్పుడు మొత్తం ప్రపంచమంతటినీ మరియు మనల్ని ధర్మయుక్తంగా తయారుచేస్తారు. ఈ సమయంలో ధర్మాత్ములుగా ఎవ్వరూ అవ్వరు. పుణ్యాత్ముల ప్రపంచమే వేరు. ఎక్కడైతే పాపాత్ములు ఉంటారో అక్కడ పుణ్యాత్ములు ఉండరు. ఇక్కడ పాపాత్ములు పాపాత్ములకే దాన-పుణ్యాదులు చేస్తూ ఉంటారు. పుణ్యాత్ముల ప్రపంచంలో దాన-పుణ్యాదులు మొదలైనవి చేయవలసిన అవసరమే ఉండదు. మేము సంగమయుగములో 21 జన్మల వారసత్వాన్ని తీసుకున్నాము అన్న జ్ఞానం అక్కడ ఉండదు. ఈ జ్ఞానం ఇక్కడే అనంతమైన తండ్రి ద్వారా మీకే లభిస్తుంది. వారి ద్వారా 21 జన్మల కొరకు సదా సుఖము, ఆరోగ్యము, సంపద అన్నీ లభిస్తాయి. అక్కడ మీ ఆయువు కూడా ఎక్కువ ఉంటుంది. దాని పేరే అమరపురి. శంకరుడు పార్వతికి కథను వినిపించారు అని అంటారు. సూక్ష్మవతనములోనైతే అటువంటి విషయాలేవీ ఉండవు. అందులోనూ అమరకథను ఒక్కరికి మాత్రమే వినిపించడం జరుగదు. ఇవి భక్తి మార్గపు విషయాలు, వాటిపైనే ఇప్పటివరకూ నిలబడి ఉన్నారు. ఈశ్వరుడిని సర్వవ్యాపి అని అనడమే అన్నింటికన్నా పెద్ద ప్రగల్భము. అలా వారిని అప్రతిష్టపాలు చేస్తారు. అనంతమైన తండ్రి ఎవరైతే మిమ్మల్ని విశ్వాధిపతులుగా తయారుచేస్తారో, వారిని సర్వవ్యాపి అని, రాయి-రప్పల్లో ఉన్నారని, కణకణములోనూ ఉన్నారని అనేస్తారు. తమ కన్నా ఎక్కువ గ్లాని చేసారు. నేను మీకు ఎంతటి నిష్కామ సేవను చేస్తాను. మొదటి నెంబర్ వారిగా అవ్వాలి అన్న లోభమేమీ నాకు లేదు, ఇతరులను తయారుచేయాలి అని ఉంటుంది. దీనినే నిష్కామ సేవ అని

అంటారు.

పిల్లలైన మీకు నమస్తే చేస్తారు. బాబా ఎంతటి నిరాకారీ, నిరహంకారి, వారిలో ఎటువంటి అహంకారమూ లేదు. బట్టలు మొదలైనవి కూడా అవే ఉన్నాయి. ఏవీ మారలేదు. వాళ్ళు అయితే వస్త్రాలన్నింటినీ మార్చివేస్తారు. వీరి డ్రెస్ అదే రీతిగా సాధారణముగానే ఉంది. ఆఫీసర్ల వస్త్రాలను కూడా మారుస్తారు, వీరిదైతే అదే సాధారణమైన వస్త్రధారణ, ఏ మార్పూ లేదు. తండ్రి కూడా అంటారు, నేను సాధారణ తనువును తీసుకుంటాను, అదీ ఏ తనువు? వారికైతే తాను ఎన్ని పునర్జన్మలు తీసుకుంటారు అనేది స్వయానికే తెలియదు. వాళ్ళు అయితే 84 లక్షలు అని అనేస్తారు. ఇవన్నీ చెప్పుడు మాటలు మాత్రమే. వాటి వలన లాభమేమీ లేదు. ఇటువంటి పనులు చేస్తే గాడిద, కుక్క మొదలైనవాటిగా అవుతారు అని భయపెడతారు, ఆవు తోక పట్టుకుంటే తరిస్తారు అని అంటారు, ఇప్పుడు ఆవు ఎక్కడి నుండి వచ్చింది? స్వర్గములోని ఆవులు వేరుగా ఉంటాయి, అక్కడి ఆవులు చాలా ఫస్ట్ క్లాస్ గా ఉంటాయి. ఏ విధముగా మీరు 100 శాతమూ సంపూర్ణులుగా ఉంటారో, అదే విధముగా ఆవులు కూడా ఫస్ట్ క్లాస్ గా ఉంటాయి. శ్రీకృష్ణుడేమీ ఆవులను మేపరు, అతనికి ఏమి అవసరమొచ్చింది? అక్కడి సౌందర్యాన్ని అలా చూపిస్తారు. అంతేకానీ శ్రీకృష్ణుడు గోవులను పాలించారనేమీ కాదు. శ్రీకృష్ణుడిని గొల్లవానిగా చేసేసారు. సర్వగుణ సంపన్నుడైన సత్యయుగ మొదటి యువరాజు ఎక్కడ, గొల్లవాడు ఎక్కడ! ఏమీ అర్థం చేసుకోరు. ఎందుకంటే, దేవతా ధర్మమైతే ఇప్పుడు లేదు. ఈ ధర్మము ఒక్కటే ఇప్పుడు కనుమరుగైపోతుంది. ఈ విషయాలు శాస్త్రాలలో ఏమీ లేవు. తండ్రి అంటారు, విశ్వానికి యజమానులుగా తయారుచేయడానికి ఈ జ్ఞానాన్ని నేను పిల్లలైన మీకు ఇస్తాను. యజమానులుగా అయిపోతే ఇక జ్ఞానం అవసరం ఉండదు. జ్ఞానాన్ని ఎల్లప్పుడూ అజ్ఞానులకే ఇవ్వడం జరుగుతుంది. జ్ఞానసూర్యుడు ప్రత్యక్షమవ్వడంతో అజ్ఞానాంధకారం వినాశనమవుతుంది... అన్న గాయనము ఉంది. మొత్తం ప్రపంచమంతా అంధకారంలో ఉందని ఇప్పుడు పిల్లలకు తెలుసు. ఎన్ని లెక్కలేనన్ని సత్సంగాలున్నాయి. ఇక్కడ ఇది భక్తి మార్గమేమీ కాదు. ఇది సద్గతి మార్గము. ఒక్క తండ్రియే సద్గతి చేస్తారు. మీరు భక్తి మార్గంలో ఇలా పిలిచారు - మీరు వచ్చినట్లయితే మేము మీకు చెందినవారిగానే అవుతాము, మీరు తప్ప ఇంకెవ్వరూ లేరు ఎందుకంటే మీరే జ్ఞాన సాగరుడు, సుఖ సాగరుడు, పవిత్రతా సాగరుడు, సంపదల సాగరుడు. సంపదను కూడా ఇస్తారు కదా. ఎంత సుసంపన్నులుగా చేస్తారు. మనం శివబాబా నుండి 21 జన్మల కొరకు జోలెను నింపుకునేందుకు వచ్చామని అనగా నరుని నుండి నారాయణునిగా అవుతామని మీకు తెలుసు. భక్తి మార్గములో కథలనైతే ఎన్నో విన్నారు, మెట్లను కిందకు దిగుతూనే వచ్చారు, ఎవ్వరికీ పైకి ఎక్కే కళ ఉండదు. కల్పం ఆయువును కూడా ఎంత పెద్దగా చేసేసారు. డ్రామా కాల పరిమితిని లక్షల సంవత్సరాలు అని అనేస్తారు. కల్పం ఆయువు 5,000 సంవత్సరాలేనని ఇప్పుడు మీకు తెలిసింది. ఎక్కువలో ఎక్కువ 84 జన్మలు ఉంటాయి మరియు తక్కువలో తక్కువ ఒక్క జన్మ ఉంటుంది. వెనుక వస్తూ ఉంటారు. ఇది నిరాకారీ వృక్షము కదా. పాత్రను అభినయించేందుకు మళ్ళీ నంబరువారుగా వస్తారు. వాస్తవానికి మనం నిరాకారీ వృక్షానికి చెందినవారము, తర్వాత అక్కడి నుండి ఇక్కడకు పాత్రను అభినయించేందుకు వస్తాము. అక్కడ అందరూ పవిత్రంగా ఉంటారు, కానీ పాత్ర అందరిదీ వేర్వేరు. ఇది బుద్ధిలో ఉంచుకోండి. వృక్షాన్ని కూడా బుద్ధిలో ఉంచుకోండి. సత్యయుగము నుండి కలియుగాంతం వరకూ ఈ తండ్రియే తెలియజేస్తారు. ఈ విధంగా మానవమాత్రులెవ్వరూ తెలియజేయరు, ఈ దాదా కూడా తెలియజేయరు. సర్వుల సద్గతిని చేసే సద్గురువు ఒక్కరే. మిగిలిన గురువులందరూ భక్తి మార్గానికి చెందినవారు. ఎన్ని కర్మకాండలను చేస్తారు. భక్తి మార్గపు షో ఎంతగా ఉంది. అదంతా ఎండమావుల వంటిది. అందులో ఎలా చిక్కుకున్నారంటే అందులో నుండి వారిని బయటకు తీయటానికి ఎవరైనా వెళ్తే వారు స్వయమే అందులో చిక్కుకుపోతారు. ఇది కూడా డ్రామాలో రచింపబడి ఉంది. ఇది కొత్త విషయమేమీ కాదు. మీ క్షణక్షణము ఏదైతే గతిస్తుందో, అదంతా డ్రామాగా రచింపబడి ఉంది. ఇప్పుడు మనం అనంతమైన తండ్రి నుండి రాజయోగాన్ని నేర్చుకొని నరుని నుండి నారాయణునిగా, విశ్వాధిపతులుగా అవుతామని మీకు తెలుసు. పిల్లలైన మీకు ఈ నషా ఉండాలి. అనంతమైన తండ్రి ప్రతి 5,000 సంవత్సరాల తర్వాత భారత్ లోకే వస్తారు. వారు శాంతిసాగరుడు, సుఖసాగరుడు. ఈ మహిమ పారలౌకిక తండ్రిది మాత్రమే. ఈ మహిమ పూర్తిగా యథార్థమైనదని మీకు తెలుసు. సర్వస్వమూ ఒక్కరి నుండే లభిస్తుంది. వారే దుఃఖహర్త, సుఖకర్త, వారి ముందే మీరు కూర్చున్నారు.

మీరు మీ సెంటర్లో కూర్చొని ఉన్నప్పుడు యోగాన్ని ఎక్కడ జోడిస్తారు. శివబాబా మధుబన్ ఉన్నారు అని బుద్ధిలోకి వస్తుంది. వారినే స్మృతి చేస్తారు. శివబాబా స్వయం అంటారు - నేను భారత్ ను మళ్ళీ స్వర్గముగా తయారుచేయడానికి సాధారణ వృద్ధ తనువులోకి ప్రవేశించాను. నేను డ్రామా బంధనంలో బంధింపబడి ఉన్నాను. మీరు నన్ను ఎంతగా గ్లాని చేస్తారు. నేను మిమ్మల్ని పూజ్యనీయులుగా తయారుచేస్తాను. ఇది నిన్నటి విషయమే. మీరు ఎంతగా పూజలు

చేసేవారు. మీకు మీ రాజ్యభాగ్యాన్ని ఇచ్చాను. అంతటినీ పోగొట్టుకున్నారు. ఇప్పుడు మళ్ళీ మిమ్మల్ని విశ్వాధిపతులుగా తయారుచేస్తాను. ఇది ఎప్పుడూ ఎవరి బుద్ధిలోనూ కూర్చోదు. వీరు దైవీ గుణాలు కల దేవతలు. వీరు కూడా మనుష్యులే, కానీ 80-100 అడుగుల పొడుగేమీ ఉండరు. వారి ఆయువు ఎక్కువ కావున వారు సీలింగ్ అంత పొడవుగా ఉంటారని కాదు. కలియుగములో మీ ఆయువు తగ్గిపోతుంది. బాబా వచ్చి మీ ఆయువును పెంచుతారు. అందుకే తండ్రి అంటారు - హెల్త్ మినిస్టర్ కు కూడా అర్థం చేయించండి, వారికి ఇలా చెప్పండి - మేము మీకు ఎటువంటి యుక్తిని తెలియజేస్తామంటే, మీరు ఇక ఎప్పుడూ రోగగ్రస్థులుగా అవ్వవలసిన అవసరం రాదు. భగవానువాచ - స్వయాన్ని ఆత్మగా భావిస్తూ నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే మీరు పతితుల నుండి పావనులుగా, సదా ఆరోగ్యవంతులుగా అయిపోతారు. మేము గ్యారంటీని ఇస్తున్నాము. యోగులు పవిత్రంగా ఉంటారు కావున వారి ఆయువు కూడా ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు మీరు రాజయోగులు, రాజఋషులు. ఆ సన్యాసులైతే ఎప్పుడూ రాజయోగాన్ని నేర్పించలేరు. వారు - గంగ పతిత-పావని, అక్కడ దానం చేయండి అని అంటారు. నిజానికి గంగలో ఏమైనా దానం చేస్తారా. మనుష్యులు డబ్బును వేస్తారు, పండితులు అది తీసుకువెళ్తారు. ఇప్పుడు మీరు తండ్రి ద్వారా పావనంగా అవుతున్నారు. మీరు తండ్రికి ఏమిస్తారు? ఏమీ లేదు. తండ్రి అయితే దాత. మీరు భక్తి మార్గంలో ఈశ్వరార్థము పేదవారికి ఇచ్చేవారు అనగా పతితులకు ఇచ్చేవారు. మీరూ పతితులే, తీసుకునేవారూ పతితులే. ఇప్పుడు మీరు పావనంగా అవుతారు. అక్కడ పతితులు పతితులకు దానం చేస్తారు. కుమారీలు ఎవరైతే మొదట పవిత్రంగా ఉండేవారో, వారికి కూడా దానమిస్తారు, తల వంచి నమస్కరిస్తారు, తినిపిస్తారు, దక్షిణ కూడా ఇస్తారు. వివాహం తర్వాత అంతా నష్టమే కలుగుతుంది. డ్రామాలో రచింపబడి ఉంది, అది మళ్ళీ అదే విధంగా రిపీట్ అవుతుంది. భక్తి మార్గపు పాత్ర కూడా గడిచింది. సత్యయుగ సమాచారాన్ని కూడా తండ్రి తెలియజేస్తారు. ఇప్పుడు పిల్లలైన మీకు వివేకం లభించింది. ఇంతకుముందు బుద్ధిహీనంగా ఉండేవారు. శాస్త్రాలలో భక్తి మార్గపు విషయాలు ఉన్నాయి, వాటి ద్వారా నన్ను ఎవరూ పొందరు. నేను ఎప్పుడైతే వస్తానో అప్పుడే వచ్చి సర్వుల సద్గతినీ చేస్తాను మరియు నేను ఒకేసారి వచ్చి పాతదానిని కొత్తగా తయారుచేస్తాను. నేను పేదల పాలిటి పెన్నిధిని, పేదవారిని సుసంపన్నులుగా తయారుచేస్తాను. పేదవారైతే వెంటనే బాబాకు చెందినవారిగా అయిపోతారు. వారు అంటారు, బాబా, మేము కూడా మీ వారమే, ఈ సర్వస్వమూ మీదే. తండ్రి అంటారు, ట్రస్టీలుగా అయి ఉండండి. బుద్ధి ద్వారా - ఇది నాది కాదు, బాబాది అని భావించండి. ఇందులో చాలా వివేకవంతులైన పిల్లలు కావాలి. అప్పుడు మీరు ఇంట్లో భోజనం చేసి తింటున్నా అది యజ్ఞం నుండి తింటున్నట్లే అవుతుంది ఎందుకంటే మీరు కూడా యజ్ఞానికి చెందినవారిగా అయ్యారు, సర్వస్వమూ యజ్ఞానికి చెందినదిగా అయ్యింది. ఇంట్లో ఉంటూ కూడా ట్రస్టీలుగా అయి ఉంటున్నట్లయితే శివబాబా భండారము నుండి తింటున్నట్లే. కానీ ఇందులో పూర్తి నిశ్చయం కావాలి. నిశ్చయంలో గడబిడ జరిగినట్లయితే... హరిశ్చంద్రుని ఉదాహరణను ఇస్తారు. బాబాకైతే అంతా తెలియజేయాలి. నేను పేదల పాలిటి పెన్నిధిని.

పాట:- చివరికి ఆ రోజు నేటికి వచ్చింది...

అర్ధకల్పం భక్తిలో తలచుకున్నారు, చివరికి ఇప్పుడు కలుసుకున్నారు. ఇప్పుడు జ్ఞానం జిందాబాద్ అవ్వనున్నది. సత్యయుగము తప్పకుండా రానున్నది. మధ్యలో సంగమము ఉంది, ఇందులో మీరు ఉత్తమోత్తమ పురుషులుగా అవుతారు. మీరు పవిత్ర ప్రవృత్తి మార్గము వారిగా ఉండేవారు. మళ్ళీ 84 జన్మల తర్వాత అపవిత్రముగా అవుతారు, మళ్ళీ పవిత్రముగా అవ్వాలి. కల్పపూర్వము కూడా మీరు ఇలాగే అయ్యారు. కల్పపూర్వము ఎవరు ఎంత పురుషార్థము చేసారో అంతే చేస్తారు, తమ వారసత్వాన్ని తీసుకుంటారు. మీరు సాక్షీగా అయి చూస్తారు. తండ్రి అంటారు, మీరే సందేశకులు, ఇంకెవ్వరూ మెసెంజర్లుగా, సందేశకులుగా అవ్వరు. సద్గతిని ఇచ్చే సద్గురువు ఒక్కరే. ఇతర ధర్మనేతలు ధర్మ స్థాపనను చేసేందుకే వస్తారు, కావున వారు గురువులు ఎలా అవుతారు. నేనైతే అందరికీ సద్గతిని ఇస్తాను. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సదా ఇదే నషాలో ఉండాలి - శాంతి, సుఖము, సంపదల సాగరుడైన బాబా మాకు లభించారు, మాకు సర్వస్వమూ ఆ ఒక్కరి నుండే లభిస్తుంది, ఇటువంటి తండ్రికి మేము సమ్ముఖములో కూర్చున్నాము, వారు మమ్మల్ని

చదివిస్తున్నారు.

2. తమ అహంకారాన్ని వదిలి తండ్రి సమానముగా నిష్కామ సేవను చేయాలి. నిరహంకారులుగా ఉండాలి. మెసెంజర్లు, సందేశకులుగా అయి అందరికి సందేశాన్ని ఇవ్వాలి.

వరదానము:- సర్వ పదార్థాల ఆసక్తుల నుండి అతీతులుగా, అనాసక్త, ప్రకృతీజీత భవ

ఒకవేళ ఏ పదార్థమైనా కర్మేంద్రియాలను విచలితము చేస్తే అనగా ఆసక్తి భావము ఉత్పన్నమైతే, వారు అతీతులుగా అవ్వలేరు. కోరికలే ఆసక్తుల యొక్క రూపము. కొందరు - కోరిక లేదు కానీ మంచిగా అనిపిస్తుంది అని అంటారు. కానీ ఇది కూడా సూక్ష్మ ఆసక్తి. ఈ పదార్థాలు అనగా అల్పకాలిక సుఖాన్ని ఇచ్చే ఈ సాధనాలు ఆకర్షితమైతే చెయ్యటం లేదు కదా? అని వీటిని సూక్ష్మరూపంలో చెకింగ్ చేసుకోండి. ఈ పదార్థాలు ప్రకృతి సాధనాలు, ఎప్పుడైతే వీటి నుండి అనాసక్తులుగా అనగా అతీతులుగా అవుతారో, అప్పుడే ప్రకృతీజీతులుగా అవుతారు.

స్లోగన్:- నాది-నాది అన్న జంజాటాలను వదిలి అనంతములో ఉండండి, అప్పుడే విశ్వకళ్యాణకారులు అని అంటారు.